# బీఆర్‌ఎస్‌కు సేవలు అందిస్తా



బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావును కలిసిన ఏఐసీబీ ఉపాధ్యక్షుడు, డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పోనుగోటి చొక్కరావు

- తక్కెళ్లపల్లిని కలిసిన ఏఐసీబీ ఉపాధ్యక్షుడు చొక్కరావు

నల్లగొండ రూరల్, నవంబర్ 20: బీఆర్‌ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభావితమై ఆ పార్టీకి సేవలందించడానికి కృషి చేయాలనుకుంటున్నట్లు ఏఐసీబీ ఉపాధ్యక్షుడు, డ్వాబ్ ప్రధాన కార్యదర్శి చొక్కరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చొక్కారావు మాట్లాడుతూ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందాక అంధులకు సేవ చేశానని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.



దేవరకొండలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

# కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 20: దేవరకొండలో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి రమావత్ శ్యామలారవీంద్రకుమార్ ఎద్దేవా చేశారు. సోమవారం పట్టణంలో 8, 9వ వార్డుల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ నియోజక వర్గంలో దశాబ్దాల వెనుకబాటును తొమ్మిదేండ్లలోనే బీఆర్‌ఎస్ పార్టీ రూపు మాపి అభివృద్ధికి బాటలు వేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే ఆరు గ్యారెంటీలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. 60 ఏళ్ల పాలనలో పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆమె హెచ్చరించారు. 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన మ్యానిఫెస్టోను అమలు చేసిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదేనని అన్నారు. బీఆర్‌ఎస్ మూడో సారి అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలెండర్ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసరాపెన్షన్లు రూ.5వేలు, సౌభాగ్యలక్ష్మి ద్వారా రూ.3వేలు అందించనున్నట్లు ఆమె చెప్పారు. రైతుబంధు పథకం ద్వారా రూ.16వేలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. బీఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, నీల రవికుమార్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, గందే అమరేష్, పరిపూర్ణచారి, చేరుపల్లి విజయలక్ష్మి, సత్తార్, పాత్లావత్ లక్ష్మణ్, మాడెం రాములు ఉన్నారు.

# అండర్-17 బాలికల క్రికెట్ జట్టుకు ఆదర్శ పాఠశాల విద్యార్థినులు

నేరెడుగొమ్ము(చందంపేట), నవంబర్ 20: నేరెడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ఎల్.ఎనుక, కె.స్రవంతి అండర్-17 బాలికల క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి. సుజాత తెలిపారు. ఈ మేరకు సోమవారం విద్యార్థినులను ప్రిన్సిపాల్ సుజాత, పీడీ కే.శ్రీను, ఉపాధ్యాయులు అభినందించారు. సూర్యాపేటలో జరిగిన క్రికెట్ పోటీల్లో విద్యార్థినులు ఎంపికయ్యారని చెప్పారు. క్రీడల్లో ప్రతిభ చూపి మంచి పేరు తీసుకురావాలని కోరారు.



విద్యార్థినులను అభినందిస్తున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయులు

# పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించాలి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, పక్కన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బిల్యానాయక్, జడ్పీటీసీ దేవేందర్‌రావు, ఎంపీపీ సునీతాజనార్ధన్‌రావు

డిండి, నవంబర్ 20: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని దాసరినెమిలిపూర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. దాసరి నెమిలిపూర్, ఖానాపూర్, టి.గౌరారం, దేవత్‌పల్లి తండా, చెరుకుపల్లి, బురాన్‌పూర్ తండా, కుందేల్‌బాయి తండా, పడంమటి తండా, గద్రాల్ తండా, శేశాయికుంట, హాజ్యతండాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. రైతుల బాధలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియవని ఎద్దేవా చేశారు. రైతులకు 24గంటల కరెంట్ అవసరం లేదని, 3గంటలే చాలు అనడం కాంగ్రెస్ నాయకుల అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి గెలిచినంక ఒక్క నాడన్నా గ్రామాలకు వచ్చిన పాపానపోలేదని అన్నారు. ఉత్తమ్‌కుమార్ రైతుబంధు వృథా అంటున్నాడు . రైతుల మోటర్లకు మీటర్లు పెట్టాలనే బీజేపీ, మూడు గంటలు విద్యుత్ చాలు అనే కాంగ్రెస్ పార్టీలు మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని వివరించారు. ఎన్నికలు అయిపోగానే పేదలకు ప్రభుత్వం పంచిన భూమికి వారికి అన్ని హక్కులు లభించేలా పట్టా హక్కులు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడగానే సౌభాగ్యలక్ష్మి పథకం కింద తెల్లరేషన్ కార్డు ఉన్న అర్హత ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.3వేలు అందించనున్నటట్లు చెప్పారు.

## వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి...

బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి 90 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లోకి చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. జడ్పీటీసీ మాధవరం దేవేందర్‌రావు, ఎంపీపీ మాధవరం సునీతా జనార్ధన్‌రావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యానాయక్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీనివాసరావు, నాగార్జున్‌రెడ్డి, నాయకులు రాఘవాచారి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతరావు, జంగిరెడ్డి, గిరమోని శ్రీనివాసులు, కాశన్న, కలీం, సురేష్, వెంకటయ్య, కోండల్‌రావు, రవినాయక్, మైనొద్దీన్, పెద్దయ్య, సత్తిరెడ్డి, జైపాల్‌నాయక్, శ్రీనివాసాచారి, జయంత్ పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో...

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని బాలాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి 60కుటుంబాలు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు.బీఆర్‌ఎస్ నాయకులు మచ్చర్ల ఏడుకొండల్, ఆర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్, ముత్యంరావు, వెంకన్న, బన్సిలాల్, రవి, బాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించాలి

దేవరకొండరూరల్: బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ మాతృ నాయక్, యువజన సంఘం నాయకులు శ్రీనునాయక్, రమేష్‌నాయక్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఆయన బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.



టి.గౌరారంలో ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

## దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు

దేవరకొండ, నవంబర్ 20: దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని 15, 19 వార్డుల్లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే పట్టణాలు, గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ లను వార్డుల్లో తిరగకుండా చేయాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పేదల కోసం నిరంతరం కృషి చేసే కేసీఆర్ మూడో సారి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగుర వేయాలని ఆయన కోరారు. కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పట్టణంలోని 19వార్డుకు చెందిన 40మంది యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్‌అలీ, నీల రవికుమార్, బాబ, జామిబాబ, బురాన్, ఎన్.ఎన్.చారి తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



చెరుకుపల్లిలో గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



బాలాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరిన నాయకులు